క్లుప్తంగా

పాఠశాలల్లో మాక్ పోలింగ్


మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని లింగాయపల్లి చీకోడ్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఈవీఎం, నామినేషన్, స్క్రూటినీ, ఓటింగ్‌లపై అవగాహన కల్పించారు. 24 మంది విద్యార్థులు ఎన్నికల బరిలో నిల్చోగా, 345 మంది విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం విజయలక్ష్మి, సోషల్ ఎస్‌ఏ అశోక్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కాళ్లకల్ ఉన్నత పాఠశాలలో..


ఓటింగ్ చేస్తున్న విద్యార్థులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియ, స్క్రూటినీ, ఎన్నికల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పత్రాల వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.

కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్

శివ్వంపేట(నర్సాపూర్): ప్రజల సహకారంతో ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌ఐ రవికాంత్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రం శివ్వంపేటతో పాటు గోమారం, బిజ్లిపూర్, గంగాయిపల్లి, చండి గ్రామాల్లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు, పలు కేసులకు సంబంధించిన వ్యక్తులను ముందస్తుగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు చెప్పారు.


ప్రచారంలో మాట్లాడుతున్న సునీతారెడ్డి

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతా

- నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

నర్సాపూర్ రూరల్: మండలంలోని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా దిద్దుతానని నర్సాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సీతారాంపూర్, రుస్తుంపేట, రామచంద్రాపూర్, అవంచ, ఎల్లాపూర్, తుల్జారాంపేట, మాడాపూర్, గూడెం గడ్డ, కాగజ్ ముద్దుర్, నత్నయ్యపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో జెడ్పీటీసీ బాబియ నాయక్, మాజీ ఆత్మ చైర్మన్ శివకుమార్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు కరుణాకర్, ఉమ్లా, పద్మ, నర్సింలు, శ్రీశైలం, జితేందర్ రెడ్డి, పోచమ్మ, మండలాధ్యక్షుడు భోగ శేఖర్, సత్యంగౌడ్, సంతోశ్‌రెడ్డి, రఘువీర్, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఆదరిస్తున్న ప్రజలు

నర్సాపూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులతో పాటు తాజా మేనిఫెస్టోతో ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి చెప్పారు.

కేసీఆర్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి

హత్నూర(సంగారెడ్డి): కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి అన్నారు. హత్నూర మండలం సాదుల నగర్, చందాపూర్, మల్కాపూర్, తహర్ ఖాన్ పేట తదితర గ్రామాల్లో నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి మద్దతుగా ఇంటింటికి తిరిగి దేవేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రాజేందర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.


మహిళలను పలకరిస్తున్న సునీతారెడ్డి

కుమ్మరుల అభివృద్ధికి కృషి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మ ఆలయం వద్ద నియోజకవర్గ స్థాయి కుమ్మర సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సునీతారెడ్డి హాజరై మాట్లాడుతూ.. కుమ్మరుల సమస్యలను పరిష్కరించి, వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సునీతారెడ్డికి కుమ్మరుల మద్దతు: శంకరయ్య

నర్సాపూర్ అభ్యర్థి సునీతారెడ్డికి కుమ్మర సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని కుమ్మర సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు శంకరయ్య తెలిపారు. కార్యక్రమంలో నర్సాపూర్ కౌన్సిలర్ నగేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలేశ్, ప్రచార కార్యదర్శి గంగయ్య, గణేశ్, యాదగిరి, వివిధ మండలాల కుమ్మర సంఘం నాయకులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి గెలుపు కోసం కోడళ్లు కృత్తికా రెడ్డి, కీర్తిరెడ్డి మండలంలోని వరిగుంతం, కుడి చెరువు తండాలో ఎన్నికల ప్రచారం చేశారు.

కాంగ్రెస్ గ్యారంటీలతోనే అభివృద్ధి

నర్సాపూర్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజల కోసం అమలు చేయనున్న ఆరు గ్యారంటీలతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నర్సాపూర్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నగొట్టిముక్ల, టిక్యదేవమ్మగూడం, చెన్నాపూర్, పెద్దగొట్టిముక్ల, గోమారం, లచ్చిరెడ్డిగూడం, నవాబుపేటతో పాటు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓట్లు వేయించి కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుహాసినిరెడ్డి, ఆంజనేయులుగౌడ్, రవీందర్‌రెడ్డి, లక్ష్మీకాంతం, కర్ణకర్‌రెడ్డి, సుదర్శన్ గౌడ్, నవీన్ గుప్తా, రమేశ్‌గౌడ్, కమలపూల్‌సింగ్, గణేశ్, రవిగౌడ్, వెంకట్‌రెడ్డి, నారాయణ ఉన్నారు. బీఆర్‌ఎస్ నుంచి శివ్వంపేటలో పలువురు నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.


చిన్నగొట్టిముక్లలో ప్రచారం చేస్తున్న రాజిరెడ్డి

రాజిరెడ్డిని గెలిపించండి..

వెల్దుర్తి(తూప్రాన్): నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆవుల రాజిరెడ్డిని గెలిపించాలని రాజిరెడ్డి సతీమణి శైలజరెడ్డి కుకునూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు నుదుటున బొట్టు పెట్టి హస్తం గుర్తుకు ఓటు వేసి తన భర్తను గెలిపించాలంటూ కోరారు. గ్రామంలో జరిగిన సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్నారు. నాయకులు నరేందర్‌రెడ్డి, మల్లేశం, హన్మేష, వెంకట్‌రెడ్డి, కృష్ణ, సురేందర్‌రెడ్డి, శేఖులు ఉన్నారు.


బొట్టు పెట్టి హస్తం గుర్తుకు ఓటేయాలని కోరుతున్న శైలజారెడ్డి

బీఆర్‌ఎస్‌తో ఇంటింటికీ సంక్షేమ పథకాలు

రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): బీఆర్‌ఎస్‌తో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముప్పిరెడ్డిపల్లి, కూచారం, జీడిపల్లి, రామాయపల్లి, పాలాట, లింగారెడ్డిపేట్‌లో మాజీ కార్పొరేషన్‌లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి, నాయకులు శేఖర్‌గౌడ్‌లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు రేఖా మల్లేశ్, ప్రభావతిపెంటన్న, పార్వతి మల్లేశ్, సుగుణ, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

పనిచేసే వారిని గెలిపించండి

తూప్రాన్: పని చేసే వారికి ఓటువేసి గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను అత్యాధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ దేవేందర్, పట్టణాధ్యక్షుడు సతీశ్‌చారి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సీనియర్ నాయకుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


నరేశ్ (ఫైల్)

రామాయంపేట(మెదక్): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన నార్సింగి మండలంలోని కాస్లాపూర్ జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి పట్టణానికి చెందిన యువకుడు దొంతి నరేశ్ (25) బైక్‌పై రాత్రి రామాయంపేటవైపు వస్తుండగా, వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. అతివేగంతో బైక్ జాతీయ రహదారిపై కొద్ది దూరం రాసుకుంటూ వెళ్లింది. తలకు తీవ్రగాయమైన నరేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు

మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి


పాపన్నపేట(మెదక్): కుర్తివాడలో బోనమెత్తిన పద్మాదేవేందర్‌రెడ్డి

పాపన్నపేట(మెదక్): కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె మండల పరిధిలోని యూసుఫ్‌పేట, ఆరెపల్లి, కుర్తివాడ, దౌలాపూర్, మిన్‌పూర్, మల్లంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుర్తివాడలో బోనమెత్తారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి రోజులు తప్పవన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే నట్టేట ముంచుతారని చెప్పారు. కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సోములు, మండలాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జగన్, ఏడుపాయల చైర్మన్ బాలాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనాథ్, స్రవంతి, లింగారెడ్డి, దానయ్య, బాపారావు తదితరులు పాల్గొన్నారు.


సంగాయిపల్లిలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ మాధవి

పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించండి

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ మాధవిరాజు అన్నారు. మండలంలోని సంగాయిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు రమేష్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కుమార్‌గౌడ్, ఏమ చంద్ర, వెంకట్‌గౌడ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి**

పెద్దశంకరంపేట(మెదక్): బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని నారాయణఖేడ్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి సతీమణి జయశ్రీరెడ్డి ఓటర్లను కోరారు. మంగళవారం పెద్ద శంకరంపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నారాయణ ఖేడ్ ఎమ్మెల్యేగా భూపాల్‌రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, నాయకులు వంశీ, పున్నయ్య ఉన్నారు.

◆ **భూపాల్‌రెడ్డిని గెలిపించండి**

పెద్దశంకరంపేట(మెదక్): మరోసారి నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా భూపాల్‌రెడ్డినే భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మురళిపంతులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మక్తలక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. సర్పంచ్ లక్ష్మీరమేశ్ ఉన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం నర్సారెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

◆ **ట్రాక్టర్ బోల్తా..**

కౌడిపల్లి(నర్సాపూర్): ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన మండలంలోని మహమ్మద్‌నగర్ పంచాయతీ కన్నారంలో మంగళవారం జరిగింది. అదే గ్రామానికి చెందిన కొండి దుర్గాప్రసాద్ తన ట్రాక్టర్‌ను నడుపుకుంటూ పొలానికి వెళ్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. స్వల్పగాయాలు కాగా డ్రైవర్‌కు ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.

◆ **ప్రమాదవశాత్తు యువకుడి మృతి**

చిన్నశంకరంపేట(మెదక్): పంట పొలంలో ఉన్న చెట్టును నరికి వేస్తుండగా చెట్టు మీదపడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మడూర్ గ్రామశివారులో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మండలంలోని గజగట్లపల్లి గ్రామానికి చెందిన ముత్తగారి అశోక్(35) చెట్టును నరికి వేస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు మీదపడి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య నవనీత, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఈ విషయంపై పోలీస్‌లకు సమాచారం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు.

◆ **చికిత్స పొందుతూ యువకుడి మృతి**

హవేళిఘణాపూర్: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తొగిట గ్రామంలో చోటు చేసుకుంది. తొగిట గ్రామానికి చెందిన మంద రమేశ్ (35) ఈ నెల 6న గ్రామ శివారులోని మలుపు వద్ద ఆటో బోల్తాపడి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబీకులు రమేశ్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ.. మంగళవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుడికి భార్య స్వప్న, ఇద్దరు కుమారులు ఉన్నారు.

◆ **కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం**

టేక్మాల్(మెదక్): మండలంలోని ఎక్లాస్‌పూర్, రంగన్నపల్లి, టేక్మాల్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరుగుతూ కాంగ్రెస్ మెనిఫెస్టోను వివరించారు. చేయి గుర్తుకు ఓటు వేసి అందోల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర రాజనర్సింహను గెలిపించాలని కోరారు. మండలాధ్యక్షుడు నిమ్మ రమేశ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగమేశ్వర్‌గౌడ్, నాయకులు మాన్‌కిషన్, మల్లారెడ్డి, పాపయ్య, సిద్ధు, రమేశ్, విఠల్, అశోక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

◆ **గజ్వేల్‌లో బీజేపీ గెలుపు ఖాయం**

మనోహరాబాద్(తూప్రాన్): గజ్వేల్‌లో ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు మల్లేశ్, మండలాధ్యక్షుడు కమ్మరి నరేందర్‌చారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండలంలోని కాళ్లకల్, కొండాపూర్, మనోహరాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.